శ్రీరస్తు


దధి వామన స్తోత్రమ్

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

దధి వామన స్తోత్రం - భావార్థముతో -

- - - = = = - - -

అసురుడైన మహాబలిని పాతాళమునకు త్రొక్కడానికి, తనకు మూడు అడుగుల నేల దానం ఇమ్మని కోరి, ఒక అడుగుతో భూమిని, మరొక అడుగుతో ఆకాశమును ఆక్రమించి, మూడవ అడుగును ఎక్కడ ఉంచమంటావని అడిగాడు, విష్ణువుయొక్క దశావతారములలో ఒక అవతార మూర్తిగా ఆవిర్భవించిన శ్రీ వామనుడు. - తన శిరసుపై ఉంచమని ప్రార్థించిన బలిచక్రవర్తి శిరసుపై పాదం ఉంచి అతనిని పాతాళానికి త్రొక్కాడు.

ఈ స్తోత్రము మధ్యప్రదేశ్ లోని రాయపూర్ ఆలయములో నెలకొని ఉన్న శ్రీ దధి వామనునిపై రచించబడినదని ప్రతీతి. ఇక్కడ ఉన్న వామన మూర్తికి పెరుగుతో కలిపిన అన్నం అనగా దధ్యాన్నం అంటే ఎంతో ప్రీతి. అందుకే ఈ స్తోత్రం దధి వామన స్తోత్రంగా వ్యవహరించబడింది.

- - - = = = - - -

01. హేమాద్రి శిఖరాకారం శుద్ధ స్ఫటిక సన్నిభం।
పూర్ణ చంద్రనిభం దేవం ద్విభుజం స్మరేత్॥

బంగారు పర్వతము యొక్క శిఖరమువంటి ఆకృతి కలవాడు, శుద్ధ స్ఫటిక స్వరూపుడు, పూర్ణ చంద్ర బింబమును పోలిన ముఖము కలవాడు అయిన శ్రీ వామనునికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

02. పద్మాసనస్థం దేవేశం చంద్ర మండల మధ్యగం।
జ్వలత్ కాలానల ప్రఖ్యం తటిత్కోటి సమ ప్రభమ్॥

అనేక చంద్ర మండలముల మధ్యలో పద్మాసనములో స్థితుడై, జాజ్వల్య మానముగా కోటి అగ్నుల వలె ప్రకాశిస్తూ, వెలుగుతున్న దేవాధి దేవుడైన శ్రీ వామనునికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

03. సూర్యకోటి ప్రతీకాశం చంద్ర కోటి సుశీతలం।
చంద్ర మండల మధ్యస్థం విష్ణుమవ్యయ మచ్యుతమ్

కోట్ల కొలది సూర్యుల కాంతితో జ్వలిస్తూ, కోట్ల చంద్రుల శీతలత్వముతో ప్రకాశమానుడై, చంద్రమండల మధ్య స్థితుడైన అచ్యుతుడు, రక్షకుడు అయిన శ్రీవామనునికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

04. శ్రీవత్స కౌస్తుభోరస్కం దివ్య రత్న విభూషితం।
పీతాంబరం ముదారాంగం వనమాలా విభూషితమ్॥

మెడలో మణిమాణిక్యములతో కూర్చబడిన కౌస్తుభ శ్రీవత్స హారమును ధరించి, పీతాంబర వస్త్రధారియై, వనమాలా విభూషితుడైన శ్రీ వామనునికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

05. సుందరం పుండరీకాక్షం కిరీటేన విరాజితం।
షోడశ స్త్రీ పరీవృతం అప్సరో గణ సేవితమ్॥

పద్మములవంటి నేత్రములు కలిగి అత్యంత సుందర స్వరూపుడై, మెరియుచున్న స్వర్ణ కిరీటమును ధరించి, పదహారు మంది స్త్రీలతో పరివేష్టితుడై, అప్సరలచే సేవించబడే శ్రీ వామనునికి చేతులు జోడించి నమస్కరిస్తున్నానను.

06. సనకాది మునిగణైః స్తూయమానం నమస్తతః।
ఋక్యజుస్సామాధః వైర్గీయమానం జనార్ధనమ్॥

సనక సనంద నాదులు మొదలైన ఋషులచే, ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేదములచే స్తుతించబడువాడైన శ్రీ వామనునికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

07. చతుర్ముఖాద్యైః దేవేశైః స్తోత్రారాధన తత్పరైః
త్ర్యంబకో మహాదేవో నృత్యతే యస్య సన్నిధౌ”

చతుర్ముఖ బ్రహ్మాది దేవతలు నిరంతరం స్తుతించి ఆరాధించే, త్ర్యంబకములో స్థితుడైన ఈశ్వరుడు ఆయన ముందు నాట్యం చేసే శ్రీ వామనునికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

08. దధి మిశ్రాన్న కబలం రుక్మపాత్రం చ దక్షిణే।
కరే తు చింతయేద్వామే పీయూషమమలం సుధీః॥

పెరుగును అన్నముతో కలిపిన దద్ధోజనమును ఒక స్వర్ణపాత్రలో ఉంచి, దక్షిణతో సహా ఆయనకు సమర్పించిత నట్లయితే అది వామనునకు అమృతము సమర్పించిన దానితో సమానము.

09. సాధకానాం ప్రయచ్ఛంతం అన్న పాన మనుత్తమం।
బ్రాహ్మే ముహూర్తేచోత్థాయ ధ్యాయేద్దేవ మధోక్షజమ్॥

ప్రాతఃకాల అర్చన తరువాత భక్తులు స్వామికి పెరుగుతో కూడిన అన్నమును నైవేద్యముగా సమర్పిస్తే, దానిని మించినది మరొకటి లేదు. వారికి ఆరోగ్యముతో కూడిన దీర్ఘాయుస్సు, ఐశ్వర్యము, ఆహార సమృద్ధి కలుగుతాయి.

10. అతి సువిమల గాత్రం రుక్మ పాత్రస్థమన్నం।
సులలిత దధి ఖండం పాణినా దక్షిణేన।
కలశ మమృత పూర్ణం వామ హస్తే దధానం
(తరతి సకల దుఃఖాద్వామనం భావయేద్యః॥)
తరతి సకల దుఃఖాదుఃఖాత్ వామనం భావయేద్యః॥

పవిత్రమైన, నిర్మలమైన మనసుతో ఒక పాత్రలోకి దధ్యన్నమును తీసుకుని, ఎడమ చేతులో ఉంచుకుని దానిని ఇతరులకు అమృత రూపముగా సమర్పించి నట్లయితే వారు శ్రీ వామనుని దయవలన అన్ని దుఃఖములనుండి బయటపడుతారు.

11. క్షీర మన్న మన్నదాతా లభేదన్నాద యేవ చ
పురస్తా దన్న మాప్నోతి పునరావృత్తి వర్జితమ్।
అయురారోగ్య మైశ్వర్యం లభతే చాన్న సంపదః॥

12. ఇదం స్తోత్రం పటేద్యస్తు ప్రాతః కాలే ద్విజోత్తమః।
అక్లేశాదన్న సిద్ధ్యర్ధం జ్ఞాన సిద్ధ్యర్ధమేవ చ॥

ప్రాతఃకాలములో ఈ స్తోత్రమును పఠించేవారు ఎటువంటి సమస్యలు లేక, ఆహార సమృద్ధిని, జ్ఞాన సమృద్ధిని పొందుతారు.

13. అభ్ర శ్యామ శుభ్ర యజ్ఞోపవీతీ
సత్కౌపీనః పీత కృష్ణాజిన శ్రీః।
ఛత్రీ దండీ పుండరీకాయతాక్షః
పాయాద్దేవో వామనో బ్రహ్మచారీ॥

నీల మేఘశ్యాముడై, పరమ పవిత్రమైన యజ్ఞోపవీతమును ధరించి, కౌపీనమును ధరించి, జింక చర్మమును ఆసనముగా కలిగి, చేత ఛత్రమును ధరించి, పద్మముల వంటి నేత్రములు కలిగిన బ్రహ్మచారిని దేవతలు వరముగా పొందారు.

14. అజిన దండ కమండలు మేఖలా
రుచిర పావన వామన మూర్తయే।

మిత జగత్త్రితయాయ జితారయే
నిగమ వాక్పటవే వటవే నమః॥

మృగ చర్మమును, కమండల పాత్రను చేత ధరించి, మెరయుచున్న యజ్ఞోపవీతము కలిగి, జగదీశ్వరుడై, వేదములచే స్తుతించబడే ఘనుడైన శ్రీ వామనునికి నమస్కరించు చున్నాను.

15. శ్రీభూమి సహితం దివ్యం ముక్తామణి విభూషితం।
నమామి వామనం విష్ణుం భుక్తి ముక్తి ఫల ప్రదమ్॥


భూదేవీ సమేతుడై, మాణిక్య హారమును ధరించి, ఐశ్వర్యమును, ముక్తిని ప్రసాదించే శ్రీ వామనునకు చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

16. వామనో బుద్ధి దాతా చ ద్రవ్యస్థో వామనః స్మృతః।
వామన స్తారకోభాభ్యాం వామనాయ నమో నమః॥

భక్తి శ్రద్ధలతో ధ్యానించినపుడు జ్ఞానప్రదాత, ఐశ్వర్య ప్రదాత యై, మెరయుచున్న నక్షత్రములాగా మన దగ్గరలోనే ఉండే, శ్రీ వామనునకు చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.

– – ఇతి శ్రీ వామన పురాణే స్థిత " శ్రీ దధి వామన స్తోత్రం "
సంపూర్ణమ్ – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)

Kiron Type Institute